# EVENING EDITION

keratam.in
కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
సోమవారం, 27 నవంబర్ 2023


## రేపటితో ప్రచారం లాస్ట్..

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్27(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన రెండో ప్రధాన ఘట్టమైన ప్రచార పర్వం రేపటితో ముగియనున్నది. దీంతో గత వారం పది రోజులుగా మారుమోగిన ఆయా పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి సంబంధించిన మైకులు మూగబోనున్నాయి. ఇక ప్రలోభాల పర్వానికి అభ్యర్థులు తెరతీయనున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

డిసెంబర్ 3న ఈ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడనున్నాయి. కాగా అభ్యర్థుల భవితవ్యంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఈ సారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సిట్టింగ్‌లకే అవకాశం ఇవ్వగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఊహించని వారికి టికెట్లు దక్కాయి. దీంతో ఈ ఎన్నికల్లో అధికారం చేపట్టాలని అభ్యర్థులంతా నానా తంటాలు పడుతున్నారు.



# కాంతన్నతోనే.. గూడాల్లో కాంతులు..!!

- బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో మారనున్న బతుకులు
- పినపాకలో పైలట్ ప్రాజెక్టుగా దళితబంధు అమలు
- పాలేర్లను ఓనర్లుగా చేసిన కార్యశీలుడు సీఎం కేసీఆర్
- రేగన్న గెలుపుకోసం శ్రమించండి... మీ కలలను సాకారం చేసుకోండి..!!
- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- బూర్గంపాడు మండలంలోని దళిత వాడల్లో ప్రత్యేక సమావేశాలు..
- దళితులను చైతన్యం చేస్తూ.. బిఆర్ఎస్ గెలుపునకు కృషి..

## దళితుల అభ్యున్నతికి శ్రమించే నాయకుడు రేగన్న



**శామ్, నవంబర్27(కెరటం ప్రతినిధి)**

పినపాక నియోజకవర్గంలో కాంతన్నతోనే గూడాల్లో కాంతులు నిండుతాయని, దళితుల అభ్యున్నతికి శ్రమించే నాయకుడు రేగన్న మాత్రమేనని, బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో బహుజనుల బతుకులు మారనున్నాయని, పినపాకలో పైలట్ ప్రాజెక్టుగా దళితబంధు అమలు చేయడం హర్షించదగ్గ విషయమని, రేగన్న గెలుపుకోసం ఈ మూడు రోజులు శ్రమించి.. భవిష్యత్తులో మీ కలలను సాకారం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు.

బూర్గంపాడు మండలంలోని సోంపల్లి, కొత్తూరు, సొంపల్లి ఎస్సీ కాలనీతో పాటు పలు దళిత వాడల్లో ప్రత్యేక సమావేశాలు సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కాంతారావు చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ.. వారిని చైతన్యం చేస్తూ.. బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కర్నే మురళి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధించిన నాటి నుండి నేటి వరకు దళితుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని, దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి తప్ప వారి సంక్షేమానికి కృషి చేసింది శూన్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చి బడుగుల బతుకులు మార్చారని తెలిపారు. ఏండ్ల నుండి చితికిన దళిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ భరోసా కల్పించారని, పినపాక నియోజకవర్గంలో బిఆర్ఎస్‌తో దళితుల జీవితాల్లో వెలుగులు నిండబోతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే



జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజా పీడకులు కావాలా..!! ప్రజా సేవకులు కావాలో ఆలోచన చేయాలని, నియోజకవర్గంలో పీడకులు ఎవరో.. సేవకులు ఎవరో.. ప్రజానీకం గ్రహించాలని సూచించారు.

ఒక్క హుజూరాబాద్ లోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు అమలయ్యేలా సీఎం కేసీఆర్ తో మాట్లాడి దళితుల పక్షాన నిలబడిన దళిత బాంధవుడు ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి, కొత్తూరు, సోంపల్లి ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.